30 మందికి రతన్ టాటా మెమోరియల్ అవార్డులు



రతన్ టాటా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న విజయ్‌కుమార్ తదితరులు

బాలానగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ రతన్ టాటా సేవలను దేశ ప్రజలు మర్చిపోరని బాలానగర్‌లోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ మైక్రోస్మాల్ మీడియం ఎంటర్‌ప్రెన్యూర్స్ డెవలప్‌మెంట్, ఫెసిలిటేషన్ సంస్థ జాయింట్ డైరెక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. ఈఫిల్ టైఫ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్థలో ఆదివారం నిర్వహించిన రతన్ టాటా మోమోరియల్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రతన్‌టాటా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్తూ, ఆయన జ్ఞాపకార్థం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారికి అవార్డు అందజేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు ఎంపిక చేసిన 30మందికి అవార్డులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఈఫిల్ టైఫ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్, కల్చరల్ సొసైటీ(ఎన్‌జీవో)సంస్థ నిర్వాహకుడు కలువకొలను శివరాం, ఎంఎస్‌ఎంఈ సంస్థ అసిస్టెంట్ డైరెక్టరు దశరథ్, శ్రీధర్, ఈఫిల్ కల్చరల్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలకు స్పందన



వైద్య శిబిరంలో పాల్గొన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రమేష్

బాలానగర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మియాపూర్‌లో ఆదివారం ఎలమంచి ఉదయ్‌కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ప్రారంభించారు. పేదల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో ముప్వ సత్యనారాయణ, శివచౌదరీ, రమణ, వాసు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో..

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి పట్నం సునితారెడ్డి, స్వామిగౌడ్ హాజరయ్యారు. ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు పి.కిషోర్, రవీంద్, రాజేష్ గౌడ్, ప్రేమ్‌కుమార్, మణికంట గౌడ్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో సీబి వెంకటేశ్వరరావు, శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ, కూన సత్యంగౌడ్, విద్యా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రామారావు నగర్‌లో..

అల్లాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రామారావు నగర్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వందమందికి పైగా బ్లడ్ కొలెస్ట్రాల్, రక్తపోటు, ర్యాండమ్ బ్లడ్‌షుగర్ వంటి పరీక్షలతో పాటు దంత వైద్య, కంటి చూపు పరీక్షలు చేశారని రామారావు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా బీపీ, డయాబెటిజ్ వంటి రుగ్మతలను పసిగట్టొచ్చని, ఇలాంటి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ కాలనీలో క్యాంపు నిర్వహించిన అపోలో డయాగ్నొస్టిక్స్, క్లోవ్ డెంటల్, గ్లోబల్ ఐ హాస్పిటల్స్‌తో పాటు శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి వెంకటేశ్ యాదవ్ అభినందనలు తెలిపారు.

నేడు కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ఓల్డుబోయినపల్లి, డిసెంబర్ 1(ఆంధ్రజ్యోతి): హస్మత్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించనున్నట్టు స్కూల్ హెచ్‌ఎం మల్లయ్య ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ల్యాబ్‌ను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారీ, బాలానగర్ మండల విద్యాధికారి హరీష్ చంద్ర పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

నేడు 'ప్రజావాణి'

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతర సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటిపై జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయొచ్చు.

అమర వీరుడు పోలీసు కిష్టయ్యకు నివాళి



కిష్టయ్య చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు అర్పించిన పోలీసు కిష్టయ్యను తెలంగాణ రాష్ట్రం ఎన్నటికి మర్చిపోదని ముదిరాజ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఓల్డుబోయినపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో హస్మత్‌పేట అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ సంఘం చైర్మెన్ ఏడుకొండలముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మజ్జూరి రమేష్ బాబు ముదిరాజ్, నియోజకవర్గ అధ్యక్షుడు పిట్ల రాజుముదిరాజు, సంఘం కో ఆర్డినేటర్ మేకల హరినాథ్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, రవీందర్ స్వామి ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, ధర్మేందర్ ముదిరాజ్, మురళి ముదిరాజ్ మహేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మల్లేష్‌కు..



మల్లేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హైదర్‌నగర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ శనివారం మృతి చెందారు. ఈమేరకు ఆదివారం పార్టీ నాయకులు కూకట్‌పల్లిలోని కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు, పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ, మనోచారి, రాజుగౌడ్, రాములు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి



మల్లారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన నిర్మల

బాలానగర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సూరారం మల్లారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వివాహిత మృతిచెందింది. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి హెచ్‌ఏఎల్ టౌన్‌షిప్‌లో నివాసముండే కొప్పడి నిర్మల నవంబర్ 28న ఉదయం స్థానిక పాలకేంద్రంలో పాలు తెచ్చేందుకు ఇంటినుంచి బయలు దేరింది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఆమెను వేగంగా వచ్చిన(టీఎస్08జెడి6629) కారు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన నిర్మలను స్థానికులు గమనించి టౌన్ షిప్‌లోని ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్సలు అందించిన వైద్యులు ఆమెను వెంటనే పెద్దాస్పత్రికి తరలించాలని సూచించడంతో సూరారం మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఆమె శనివారం రాత్రి మృతిచెందింది. భర్త పురుషోత్తంకుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న బాలానగర్ పోలీసులు కారును అదుపులోకి తీసుకొని నిర్మల మృతికి కారణమైన కారుడ్రైవర్ శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి కేసుదర్యాప్తు చేస్తున్నారు.

జంట సర్కిళ్ల సర్వే భేష్

- వివరాలు ఇవ్వని వారి సంగతేంటి?
- తర్జన భర్జనలో అధికార యంత్రాంగం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వే ముగిసిందనే చెప్పొచ్చు. మూడు వారాలుగా ఇంటింటికీ వెళ్లి రాసుకున్న వివరాలను సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎలా ఉన్నా కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో మాత్రం సర్వే కాస్త బాగానే జరిగిందని చెప్పుకుంటున్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా డీసీలు హరి క్రిష్ణయ్య, వంశీ కృష్ణ సత్ఫలితాలు సాధించినట్టు తెలుస్తోంది.

జంట సర్కిళ్ల పరిధిలో..

గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 30 సర్కిళ్లు ఉండగా.. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో గడువు కంటే ముందుగానే సమగ్ర కుటుంబ సర్వే పూర్తిచేసి బల్దియా బాస్ నుంచి మంచి పేరు తెచ్చుకున్నారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లినప్పుడు ఎన్నో అవమానాలు, ఛీత్కాలు ఎదురైనా భరించారు. ఒక్కో సర్కిల్ పరిధిలో లక్షకు పైగా ఆస్తిపన్ను అసెస్‌మెంట్స్ ఉండగా.. అంతే స్థాయిలో సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిందని డీసీలు చెబుతున్నారు. కానీ పెండింగ్‌లో ఉన్న ఇళ్ల వారి నుంచి వివరాలు ఎప్పుడు? ఎలా సేకరించాలనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందని చెప్పొచ్చు. చాలా వరకు నగరంలో వివరాలు చెప్పకుండా ఆ వివరాలను గ్రామాల్లో ఇచ్చారనే సమాచారం. బస్తీలు, పేదల నివాసం ఉండే ప్రాంతాల్లో 98 శాతం సర్వే పూర్తవ్వగా.. ఎగువ మధ్యతరగతి, సంపన్న వర్గాలు నివాసం ఉండే గేటెడ కమ్యూనిటీలు, కాలనీల్లో, అపార్ట్‌మెంట్స్‌లో నుంచి 85 శాతం మాత్రమే డేటా వచ్చినట్టు చెబుతున్నారు. దీన్ని ఎలా పూరించాలనేది ఇప్పుడు అధికారులకు అంతుపట్టడం లేదు. సమయం ముగియడంతో సేకరించిన సమాచారాన్ని కంప్యూటర్లలో నిక్షిప్తం చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఓల్డ్‌బోయిన్‌పల్లి, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, బాలాజీనగర్, కేపీహెచ్‌బీ డివిజన్ల పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీల్లో సమగ్ర సర్వేలో వివరాలు ఇచ్చేందుకు చాలా మంది విముఖత చూపించారు. కుటుంబ సర్వే ఎలా ఉన్నా కనీసం కులగణన కోసం అయినా ప్రతి వ్యక్తి వివరాలు కావాల్సి ఉన్నా.. పెండింగ్‌లో ఉన్న వారి ఇళ్లకు లేదా ఆయా వ్యక్తుల నుంచి సమాచారం రాబట్టుకునేందుకు గడువు పొడిగిస్తారా... లేదా.. అన్నది ఇంకా స్పష్టత లేదు. దీంతో మూడు వారాలుగా జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు అసలు విధులను పక్కన పెట్టి సమగ్ర కుటుంబ సర్వేలో అన్నీ పని దినాలతో పాటు సెలవు రోజుల్లో సైతం పనిచేశారు. జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ సైతం అక్కడక్కడ ఎలా జరుగుతుందనేది క్షేత్ర స్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వ్యాపార, పారిశ్రామిక వేత్తలకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ జంట సర్కిళ్ల డీసీలు సెలవు దినాల్లో కూడా ఉదయం నుంచి రాత్రి వరకు విధుల్లో పాల్గొని సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారని చెప్పొచ్చు. మిగతా సర్కిళ్లతో పోలిస్తే ఇక్కడ మంచి స్పందన వచ్చిందని, ఇదే ఉత్సాహంతో తెచ్చిన డాటాను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామని చెబుతున్నారు.

రెమ్యూనరేషన్ ఏంటి ?

విధుల్లో పాల్గొన్న వారికి వారి జీతాలు కాకుండా ప్రత్యేకంగా సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనే వారికి రూ. 10 వేలు ఇస్తామని ఎన్యుమరేటర్లను నియమించుకున్నారు. చాలా మంది మొదటి వారం రోజుల్లోనే మానేయగా.. కొందరు చివరి వరకు పనిచేశారు. రెమ్యూనరేషన్ ఎంత? ఎప్పుడు అనే దానిపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించిన వారికి, అరకొర వివరాలతో ఫాం నింపిన వారికి ఒకే తరహాలో చూస్తే ఎలా? అని పలువురు అప్పుడే ప్రశ్నిస్తున్నారు. కొందరు అవమానాలను సైతం భరించి స్టార్ గుర్తు ఉన్న అన్నీ వివరాలు అడిగి తీసుకున్నారు. మరికొందరు మీకు ఇష్టం లేకుంటే చెప్పండి అవే ఇక్కడ నోట్ చేసుకుంటామని చెప్పి అలానే చేసి చేతులు దులుపుకొన్నారు. ఇదే ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారిందని చెప్పొచ్చు. అధికారులు ఎవరికి ఎలా రెమ్యూనరేషన్ ఇస్తారానేది వేచి చూడాలి.



మూసాపేట్ సర్కిల్ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వేలో జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ (ఫైల్)



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.43, వంకాయ రూ.35, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.38, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.31, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.47, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.35, చిక్కుడుకాయ రూ.58, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.43, క్యాప్సికం రూ.55, ఆలుగడ్డ రూ.38, కీర రూ.26, దోసకాయ రూ.27, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.23, కంద రూ.50, ఉల్లిపొరక రూ.65, ఉల్లిగడ్డ రూ.54, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.20-24, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.45, పల్లికాయ రూ. 70, లోబా రూ.45, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

ముగిసిన కార్తీక పూజలు



కార్తీక అమావాస్య సందర్భంగా మూసాపేట డివిజన్ మోతీనగర్‌లోని శృంగేరీ శారదా శ్రీ శంకర మఠంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. రుద్ర హోమం, శ్రీ చంద్రమౌళీశ్వర భస్మాలంకారం క్రతువులు భక్తులను తన్మయత్వానికి గురి చేశాయి. కార్యక్రమంలో మఠం ప్రతినిధులు సీ.ఎస్.ఆర్. మూర్తి, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

- అల్లాపూర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి)







కార్తీక మాసం ఆదివారంతో చివరి రోజు కావడంతో కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో 1126 శివలింగాలను ఏర్పాటు చేసి అభిషేకం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ



సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు

హైదర్‌నగర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించొచ్చని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ దయార్‌గూడలో బొట్టు విష్ణు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ముందుగా కాలనీలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేసిన అనంతరం సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

9న బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

ఈనెల 9న బీఆర్‌ఎస్ మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి డివిజన్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చేలా కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు చూడాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, సతీష్‌గౌడ్, సబిహాగౌసుద్దీన్, రోజాదేవి రంగారావు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.


సింహగర్జన సభకు తరలిన దళిత ఐక్యవేదిక సభ్యులు



మాలల సింహగర్జన సభకు తరలి వెళ్తున్న దళిత ఐక్య వేదిక సభ్యులు

బాలానగర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మాలల సింహగర్జనకు బాలానగర్, ఫతేనగర్, ఓల్డుబోయినపల్లికి చెందిన మాలలు తరలి వెళ్లారు. కూకట్‌పల్లి దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఎడ్ల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు యాదయ్య, కుమార్, కృష్ణ, పెద్ద సంఖ్యలో మాలలు సభా స్థలికి తరలి వెళ్లారు. ఈసందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత మాట్లాడుతూ.. హైదరాబాద్ మహానగరంలో మాలల ఆత్మగౌరవ భవనం కోసం 10ఎకరాల స్థలం, నిర్మాణానికి రూ.10 కోట్లు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

హెచ్‌ఐవీని నివారిద్దాం



మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులను ప్రదర్శిస్తున్న వైద్యులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): హెచ్‌ఐవీ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఐఎంఏ కూకట్‌పల్లి శాఖ అధ్యక్షుడు, రెమెడీ హాస్పిటల్స్ ఎండీ డా. బీవీఆర్ శ్రీధర్‌రావు అన్నారు. ప్రపంచ హెచ్‌ఐవీ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూకట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ అవేర్‌నెస్ వాక్ నిర్వహించారు. వైద్యులు, నర్సులు, ఇతర హాస్పిటల్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో హాజరై హెచ్‌ఐవీ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తీర్మానించారు. రెమెడీ హాస్పిటల్స్ నుంచి నాలుగో రోడ్డు, రోడ్డు నంబర్-1 మహాత్మాగాంధీ విగ్రహం వద్ద హెచ్‌ఐవీని నివారించాలని ప్లకార్డులతో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు డా.బీవీఆర్ శ్రీధర్‌రావు, కార్యదర్శి డా.ఎస్‌వీఎస్ రవికృష్ణ మాట్లాడుతూ... వ్యాధి సోకినవారి పట్ల ప్రేమతో సేవలు అందించడం, హెచ్‌ఐవీ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిద్దామన్నారు. కార్యక్రమంలో డా.జి.మధుసూదన్, డా.ఆర్.బలరాం, డా.బీవైసీ మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

హిందువులపై దాడులను ఆపాలి



బంగ్లాదేశ్ జెండాకు నిప్పంటిస్తున్న 'హిందూ వాహిని' కార్యకర్తలు

అల్లాపూర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కొంత కాలంగా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలపై గళం ఎత్తాలని, వారిపై దాడులను సర్వత్రా ఖండించాలని 'హిందూ వాహిని' కూకట్‌పల్లి బాగ్ కన్వీనర్ శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్‌లో ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమంలో పలువురు 'హిందూ వాహిని' కార్యకర్తలు పాల్గొని 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడులు ఆపాలని ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో పలకాలని ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ జాతీయ జెండాను తగులబెట్టారు. కార్యక్రమంలో బీజేపీ నేత వెంకటరామ రెడ్డి, కృష్ణా రెడ్డి, మనోజ్, మల్కాజ్‌గిరి కన్వీనర్ పూజారామ్, సందీప్, సంతోష్ బిరాదర్, టాగూర్, సాయి శ్రీకాంత్ పల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ నేతల సమావేశం

బాలానగర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దుప్పట్ల పంపిణీ



సేవ్ ఏ లైఫ్ సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ సంస్థ అధ్యక్షుడు సూరగాన రాణాప్రతాప్ ఆదివారం కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లోని అనాథలు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలితో వణికిపోతున్న వారిని గుర్తించి సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి)



కళాకారుల నృత్యప్రదర్శన

ఆకట్టుకున్న శంభు కింకిణి నృత్యోత్సవం

మాదాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో శంభు కింకిణి నృత్యోత్సవం నాట్య గురువులు పద్మ కల్యాణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అక్షత మానే సత్రియా నృత్యం, సుధా తిమోతిరాం ఒడిస్సీ నృత్యప్రదర్శన, చైతన్య కుసుమ ప్రియా భరతనాట్య నృత్యప్రదర్శన ఎంతగానో అలరించాయి, ఈ సందర్భంగా శిల్పారామం అధికారులు కళాకారులను ఘనంగా సన్మానించారు.



బ్యాండ్‌ల ప్రదర్శన తిలకిస్తున్న యువతులు

సందడిగా లా లా ల్యాండ్ ఫ్లీ మార్కెట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్స్ గ్రౌండ్‌లో లా లా ల్యాండ్ ఫ్లీ మార్కెట్ ఆదివారం జరిగింది. షాపింగ్, సంగీతం, భోజనం, ఆటలు అంటూ సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో ఫ్యాషన్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫ్లీ మార్కెట్‌లో భాగంగా ఆతిష్, కాప్రిసియో బ్యాండ్‌ల ప్రదర్శన యువతకు ఉత్సాహం కలిగించింది. ఇది తాము నిర్వహించిన ఐదవ ఎడిషన్ అని నిర్వాహకులు నిహితా రాజు, షీనా తెలిపారు.



కొండాపూర్‌లోని జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

రోగులకు బీఆర్ఎస్ నాయకుల పండ్ల పంపిణీ

గచ్చిబౌలి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీక్షా దివస్‌లో భాగంగా బీఆర్ఎస్ పిలుపు మేరకు ఆదివారం కొండాపూర్‌లోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆస్పత్రిలో అందించిన కేసీఆర్ కిట్‌లు కానీ, రూ.12 వేలు ఆర్థిక సాయం నేటి ప్రభుత్వం అందించకపోవడం బాధకరమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు అల్లావుద్దీన్‌పటేల్, బాబుమియా, కిరణ్‌యాదవ్, అంజమ్మ, అశోక్‌యాదవ్, జగదీశ్, నారాయణ, రమేష్‌గౌడ్, అనిల్‌సింగ్, మధు, ఖాదర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కసిరెడ్డి భాస్కరరెడ్డి

నైతిక విలువలతో కూడిన విద్య నందించాలి

చందానగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): బాల్యదశ నుంచే విద్యతో పాటు విద్యార్థులు నైతిక విలువలు నేర్చుకుంటే మంచి పౌరులుగా మారుతారని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. చందానగర్‌లోని లిటిల్ బుడ్డి ప్రీ స్కూల్ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరెడ్డి

జనసేనలో పలువురి చేరిక

చందానగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో రోజురోజుకు జనసేన పుంజుకుంటుందని ఆ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మాధవరెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హుడాకాలనీలోని పార్టీ కార్యాలయంలో పలువురు జనసేన పార్టీలో చేరారు. కార్యక్రమానికి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో కూడా జనసేన పుంజుకుంటుందన్నారు. కార్యక్రమంలో వరుణ్, రవితేజ, కనకయ్యనాయుడు, రామకృష్ణ, సాయి, శివ, శ్రీరంగ, వెంకట్, సాయి, గోవిందతో పాటు జనసైనికులు, మహిళలు ఉన్నారు.



పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

అమర వీరుడు పోలీసు కిష్టయ్యకు నివాళి

చందానగ్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిదని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొంతి శేఖర్ అన్నారు. పోలీస్ కిష్టయ్య వర్ధంతిని గంగారం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాదగిరి ముదిరాజ్, రాజేందర్ ముదిరాజ్, రాజుముదిరాజ్, నరసింహ ముదిరాజ్, శ్రీధర్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, శ్రావణ్‌ముదిరాజ్, వంశీ ముదిరాజ్ పలువురు పాల్గొన్నారు.

అనుమతులు, సెట్‌బ్యాక్ లేకుండా

యథేచ్ఛగా నిర్మాణాలు

- ప్రమాదం జరిగితే భారీస్థాయిలో నష్టం
- పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో కాలనీ వాసులు

రాయదుర్గం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా, సెట్‌బ్యాక్స్ వదలకుండా భవనాలను నిర్మిస్తున్నారు... వాటిని హాస్టళ్లకు అద్దెలకు ఇస్తూ యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు.. కాసులకు కక్కుర్తి పడి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు.

గచ్చిబౌలి డివిజన్ టెలికాంనగర్, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడ, రాయదుర్గం, గోపన్‌పల్లి, ఖాజాగూడ, ఏపీహెచ్‌బీ కాలనీ, అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా అటువైపు అధికారులు పట్టించుకోవడం లేదని పలు విమర్శలు వినబడుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఐదు, ఆరు అంతస్తుల భవనాలను సెట్‌బాక్స్ లేకుండా నిర్మించి యజమానులు కమర్షియల్‌గా మార్చి హాస్టళ్లకు అద్దెలకు ఇస్తున్నారు. ఒకే బిల్డింగ్‌లో ఎక్కువ మంది ఉండటంతో పాటు వాహనాలకు పార్కింగ్ లేకపోవడంతో రోడ్లపై అడ్డుగా పెట్టడంతో కాలనీ వాసులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎదైన ప్రమాదం జరిగితే ఆ బిల్డింగ్ చుట్టుపక్కల ఉన్న భవనాలు సైతం దెబ్బతినడంతో పాటు భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం అవకాశం ఉంది. హాస్టళ్లలో ఉండే వారు కూడా తక్కువ అద్దెకు కక్కుర్తి పడి గాలి, వెలుతురు.

పార్కింగ్ వంటి సదుపాయాలు లేకపోయిన ఉంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడరు. దీనిపై పలుమార్లు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీనికి భవన నిర్మాణ దారులు ఇచ్చే కాసులకు కొందరు అధికారులు కుక్కుర్తిపడి ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్నికాలనీ వాసులు టౌన్‌ప్లానింగ్ చర్యలను నిరసిస్తు ఆందోళనలు సైతం చేస్తున్నారు.

ఏదైనా ప్రమాదం జరిగితే...

సెట్‌బ్యాక్స్ లేకుండా నిర్మించే భవనాల్లో ఏదైన అగ్ని ప్రమాదం, షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరిగితే చాలా తీవ్రస్థాయిలో నష్టం ఉంటుందని, దాని ప్రభావం పక్క ఇళ్లపై కూడా పడుతుందని కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు.

రాకపోకలకు ఇబ్బందులు

పార్కింగ్‌కు స్థలం లేకపోవడంతో అడ్డదిడ్డగా వాహనాలు నిలపడంతో రాకపోకలు సాగించేందుకు మహిళలు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు. దీనిపై ప్రశ్నిస్తే నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోతున్నారు. దీనిపై తరుచు గొడవలు జరుగుతున్నాయి.



గచ్చిబౌలి డివిజన్‌లో యథేచ్ఛగా జరుగుతున్న నిర్మాణం

అధికారులకు ఫిర్యాదు చేశాం

అనుమతులు లేకుండా తక్కువ స్థలంలో నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేస్తున్నారు. దీనిపై కాలనీ వాసులు ప్రశ్నిస్తే మీకేందుకు అని బెదిరిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.

-రాజేష్, స్థానికుడు

నిర్మాణాలను సీజ్ చేస్తాం

సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై మాకు ఫిర్యాదులు వచ్చాయి. ఈమధ్య కాలంలోనే నేను పోస్టింగ్ తీసుకున్నారు. గతంలోనే కొన్ని నిర్మాణాలకు నోటీసులు ఇచ్చాం. వారి నుంచి స్పందన రాకుంటే ఆ నిర్మాణాలు సీజ్ చేస్తాం. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను తక్షణమే కూల్చివేస్తాం. అక్రమ నిర్మాణాలు ఎవరు చేసిన కఠిన చర్యలు తీసుకుంటాం. కోర్టు కేసుల వల్ల స్థానికంగా చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగింది. చర్యలు తీసుకుంటాం.

-ఏసీపీ వెంకటరమణ

ఘనంగా కమ్మసంఘం కార్తీకమాస వనభోజనాలు

గచ్చిబౌలి, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్‌లో కొండాపూర్ కమ్మసంఘం కార్తీకమాస వనభోజనాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నె సతీష్‌కుమార్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా కమ్మ సంఘం కార్తీకమాస వనభోజనాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కమ్మ సంఘం సభ్యులు ఐక్యంగా ఉండాలని, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. మన కులంతో పాటు ఇతర కులస్తులను గౌరవిస్తూ వారికి అన్ని విధాలుగా తోడుగా నిలవాలని, అందరూ సోదర బావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో కమ్మసంఘ కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



కమ్మసంఘం కార్తీకమాస వనభోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

ఎమ్మెల్యే గాంధీని కలిసిన హైల్యాండ్స్ వాసులు

హైదర్‌నగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ ఎస్ఎంఆర్ హైల్యాండ్స్ అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆయన సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ సమష్టిగా పనిచేసి స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ హైల్యాండ్స్ అపార్ట్‌మెంట్స్ కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, ట్రెజరర్ పిచ్చయ్య, గౌరవ అధ్యక్షుడు మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షుడు సదానంద్, ఉపాధ్యక్షుడు నవీన్, సెక్రటరీలు శోభ, సుగుణ, బాల్‌రాజ్, రాజేష్, పాండ్య, వాణి పాల్గొన్నారు.



ఆస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కిమ్స్ హాస్పటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్‌రావు, డాక్టర్ నరేంద్రనాథ్ మేడా

పాదాల సంరక్షణకు ప్రత్యేక ఆస్పత్రి

రాయదుర్గం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ నగరంలో పాదాల సంరక్షణకోసం ప్రత్యేకించి ఓ ఆస్పత్రి ద ఫుట్ డాక్టర్ పాదాల సంరక్షణ ఆస్పత్రి ఏర్పాటు చేయడం జరిగిందని కిమ్స్ హాస్పటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్‌రావు అన్నారు. కిమ్స్ హాస్పటల్స్, డాక్టర్ నరేంద్రనాథ్ మేడా సంయుక్త ఆధ్వర్యంలో ద ఫుట్ డాక్టర్ పాదాల సంరక్షణ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ ఆస్పత్రిని డాక్టర్ భాస్కర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం వల్ల తలెత్తే పాదాల సమస్యలతో పాటు, పాదాలకు సంబంధించి తలెత్తే అన్ని రకాల సమస్యలకు సమగ్ర పరిష్కారాలు చూపుతుందన్నారు. దేశంలో మధుమేహ వ్యాధి ఒక తీవ్ర ఆరోగ్య సమస్యగా ఉందని, ప్రతి ఏడాది మధుమేహం కారణంగా లక్ష మందికి పైగా పాదాలు తొలగించాల్సి వస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 18 సెకన్లకు ఒక అవయువాన్ని మధువేహం కారణంగా కోల్పోతున్నారని వివరించారు. పాదాల్లో ఏర్పడే పుండ్లకు చికిత్స చేస్తే వీటిలో 82శాతం అసలు తొలగించాల్సిన అవసరమే ఉండదన్నారు. అనంతరం డాక్టర్ నరేంద్రనాథ్ మేడా మాట్లాడుతూ దేశంలో పాదాల చికిత్సకు ప్రత్యేక వైద్యం అవసరం చాలా ఉందని, అవగాహన లేకపోవడం, చికిత్సల్లో ఆలస్యం కావడంతో అవయవాల తొలగింపు లాంటి దారుణాలు జరుగుతున్నాయన్నారు. అత్యాధునిక సదుపాయాలు, సేవలు తమ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

క్రీడలు, వ్యాయామానికి సమయం కేటాయించాలి

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ఖెల్‌కాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నిత్యజీవితంలో ప్రతి ఒక్కరు క్రీడలు.. వ్యాయామానికి సమయాన్ని కేటాయించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని హాకీ మైదానంలో మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పోటీలను ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ మలివయస్సులోను క్రీడలపై ఆశక్తి పెంపొందించేలా అసోసియేషన్ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని, శారీరక దారుఢ్యం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వహణకు సొంత నిధుల నుంచి లక్ష రూపాయలు అందచేశారు.

కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇక్బాల్, సభ్యులు సత్యనారాయణ, శామ్యుల్, పద్మ, యాదగిరి, నరేందర్, సన్యాసిరావు, దేవేంద్రాచారి, సత్యనారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

భెల్‌లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు, సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

- పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు

ఖెల్‌కాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా కార్తీకోత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బీహెచ్‌ఈఎల్ ఎల్ఐజీ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో నాలుగు రోజులుగా జరిగిన విశేష పూజలు, కార్యక్రమాలు ఆదివారం జరిగిన పూర్ణాహుతితో ముగిసాయి. విశేషపూజల్లో భాగంగా ఉదయం అరుణ పారాయణం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిగాయి. తెలంగాణ శాసనమండలి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో రుత్వికులు ప్రత్యేక హోమాలు నిర్వహించి అనంతరం పూర్ణాహుతి చేశారు. అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక అమావాస్య సందర్భంగా భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీ వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలోని అన్ని అంతరాలయాల్లో నిత్యపూజలతో పాటు విశేషపూజలు హోమాలు జరిగాయి.



ట్రోఫీతో అనిరుధ్, విక్రమ్ జోడీ

పికిల్‌బాల్ విజేత అనిరుధ్, విక్రమ్ జోడీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఆలిండియా పికిల్‌బాల్ టోర్నమెంట్ టైటిల్‌ను అనిరుధ్ సోమేపల్లి, విక్రమ్ లగడపాటి జోడీ కైవసం చేసుకుంది. ఆదివారం కొండాపూర్‌లోని పికిల్‌బాల్ ఏరినాలో ఈ పోటీలు జరిగాయి. ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి విరాళాలు సేకరించేందుకు ఈ టోర్నీని నిర్వహించినట్టు పికిల్‌బాల్ సంఘం తెలిపింది. దాసోస్ క్యాబినెట్స్, ఏరెటె హాస్పిటల్స్, సాత్విక ఫుడ్స్ విరాళాలు ఇచ్చాయి.

4న గవర్నర్ రాక

చందానగర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): చందానగర్‌లోని సుమన్ మహిళా దక్షిత కళాశాలకు ఈనెల 4వ తేదీన రాష్ట్ర గవర్నర్ దిష్ణుదేవ్‌శర్మ రానున్నారని కళాశాల చైర్మన్ సరోజ్‌బజాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో గవర్నర్ పాల్గొంటారని తెలిపారు.

హిందువులపై దాడులను ఆపాలి



బంగ్లాదేశ్ జెండాకు నిప్పంటిస్తున్న 'హిందూ వాహిని' కార్యకర్తలు

అల్లాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కొంత కాలంగా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలపై గళం ఎత్తాలని, వారిపై దాడులను సర్వత్రా ఖండించాలని 'హిందూ వాహిని' కూకట్‌పల్లి బాగ్ కన్వీనర్ శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్‌లో ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమంలో పలువురు 'హిందూ వాహిని' కార్యకర్తలు పాల్గొని 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడులు ఆపాలని ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో పలకాలని ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ జాతీయ జెండాను తగులబెట్టారు. కార్యక్రమంలో బీజేపీ నేత వెంకటరామ రెడ్డి, కృష్ణారెడ్డి, మనోజ్, మల్కాజ్‌గిరి కన్వీనర్ పూజారామ్, సందీప్, సంతోష్ బిరాదర్, టాగూర్, సాయి శ్రీకాంత్ పాల్గొన్నారు.

అటకెక్కిన పారిశుధ్య సమస్య!

- రోడ్లపై నిలిచిన మురుగునీరు
- దోమకాటుతో అనారోగ్యం పాలవుతున్న స్థానికులు
- ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని శివారెడ్డినగర్, దత్తాత్రేయనగర్, వెంకన్నహిల్స్ శ్రీనివాస్‌నగర్ తదితర ప్రాంతాలలో పారిశుధ్య సమస్య తీవ్రరూపం దాలుస్తోంది. రోజు రోజుకు ఈ సమస్య తీవ్రమవుతుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. శివారెడ్డినగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో మురుగునీరు నిలుస్తుంది. అదే మురుగులో స్థానికులు చెత్తను పారవేయడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. స్థానికులు పడేసిన వ్యర్థాలను కుక్కలు వచ్చి తింటూ అటుగా వెళ్లేవారి వెంటపడిన దాఖలాలు కూడా ఉన్నాయి. అదేవిధంగా దత్తాత్రేయనగర్‌లోని శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయం ఎదురుగా చుట్టు పక్కల వారు చెత్తను వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత తరుణంలో ఈ సమస్య తీవ్రంగా మారే అవకాశముందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇక్కడ జీడిమెట్ల పారిశ్రామికవాడలో పని చేసే కార్మికులు ఎక్కువగా నివసిస్తుంటారు. దోమకాటు వల్ల అనారోగ్యాలకు గురవుతున్నామని, వచ్చే చాలీచాలని జీతాల్లో అధికమొత్తం ఆస్పత్రులకు పెట్టాల్సి వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ వైద్యాధికారి కవితను వివరణ కోరగా.. సదరు కాలనీల్లో పర్యటించి పరిశీలిస్తాం. సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలు తీసుకుంటాం. ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశంలో వేయకుండా స్వచ్ఛ ఆటోల్లో వేయాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు తెలిపారు.


దత్తాత్రేయనగర్‌లో పేరుకుపోయిన చెత్త


శివారెడ్డినగర్‌లో మురుగునీటిలో పేరుకుపోయిన చెత్త


శివనగర్ ప్రజలతో మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి : కూన

జీడిమెట్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ శివనగర్-ఏ కాలనీలో మంత్రి శ్రీధర్‌బాబు, జోనల్ కమిషనర్ సూచనతో రూ.62లక్షల 40వేల రూపాయాల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మించామన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల విన్నపం మేరకు ఆదివారం ఆయన కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ఎమ్మెల్యే వివేకానంద్ మాయమాటలు చెప్తూ ప్రజల్ని మోసం చేశారన్నారు.

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో కొన్ని కుల సంఘాలకు చెరువులు, కుంటల్లో కమిటీ హాళ్లకు స్థలాలు కేటాయించి మోసగించారన్నారు. ఎమ్మెల్యే వివేకానంద్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజేశంగౌడ్, నాగరాజుగౌడ్, వెంకటేశ్వరరెడ్డి, ధర్మారావు, ఐఎన్‌టీయుసి నాయకులు ఐలయ్యగౌడ్, భాస్కర్‌రెడ్డి, హజార్, టీజీ నాయుడు, ఎల్లన్న, మొవ్వ రవికిరణ్, నరేష్‌గౌడ్, శ్రీకాంత్, కుకురంచౌదరి, హుస్సేన్, అభిలాష్, రాము, సరస్వతి, శాంత పాల్గొన్నారు.

గోమాతను పూజించడం శ్రేష్ఠం : ఎమ్మెల్యే


గోవుకు ఆహారం అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్‌లోని అపర్ణ ఫార్మా గ్రూప్‌లో ఏర్పాటు చేసిన ఆనంద గోకుల గోశాలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రారంభించారు. గోవులను పూజించడం సర్వ శ్రేష్ఠదాయకమని ఈ సందరంగా ఆయన అన్నారు. అనంతరం జీడిమెట్ల డివిజన్ ప్రశాంత్‌వనంతో గాయత్రి బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవిత, కౌన్సిలర్ జందా కుమార్, బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు జి.కృష్ణమోహన్, సలహాదారులు సీనియర్ రిపోర్టర్ రమేష్‌కుమార్, పరశురాంశర్మ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

గాజులరామారం, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): గాజులరామారం గ్రామంలోని శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ సేవ చేయడం వల్ల సంతృప్తి లభిస్తుందని, ఇలాంటి సేవలు మరెన్నో ఆర్యవైశ్యసంఘం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన గుప్త, రాధాకృష్ణ, నాగేశ్వరరావు, మురళీకృష్ణలు పాల్గొన్నారు.


భరత్‌సింహారెడ్డికి తమ సమస్యలను వివరిస్తున్న కాలనీ వాసులు

జయరాంనగర్‌లో పర్యటించిన భరత్‌సింహారెడ్డి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని జయరాంనగర్‌లో బీజేపీ మేడ్చల్ అర్బన్‌జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ఆదివారం స్థానికులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా జయరాంనగర్‌లో రహదారులు, మురుగునీరు, విద్యుత్ స్తంభాలు, వీధికుక్కలు, దోమల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరిస్తామని కాలనీ వాసులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, బాబినీల, శ్రీనివాస్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సీతారామయ్య, సుమంత్, శ్రీకాంత్, సత్యన్నారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

నేడు కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ఓల్డుబోయినపల్లి, డిసెంబర్ 1(ఆంధ్రజ్యోతి): హస్మత్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించనున్నట్లు స్కూల్ హెచ్‌ఎం మల్లయ్య ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే ఎం. కృష్ణారావు ల్యాబ్‌ను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారీ, బాలానగర్ మండల విద్యాధికారి హరీష్ చంద్ర పాల్గొంటారని ఆయన తెలియజేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్, పక్కన బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి తదితరులు

కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ..

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటైన విమర్శలు

చాదర్‌ఘాట్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల గారడీ, 6 అబద్ధాలు, 65 మోసాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. ఆదివారం దిల్‌సుఖ్‌నగర్‌లో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల వేళ 100 రోజుల్లో 6 గ్యారెంటీలు, ఏడాదిలో 66 వాగ్దానాలు, 5 ఏళ్ల పదవి కాలంలో మ్యానిఫెస్టో హామీలను నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారెంటీని పూర్తి స్థాయిలో అమలుచేయక ప్రజలను వంచించిందని విమర్శించారు. లగచర్లలో భూసేకరణ పేరిట రైతులపై అక్రమకేసులు పెట్టి దాడులు చేయించడం కాంగ్రెస్ మార్క్ ప్రజాస్వామ్య పాలనా అని ఆయన ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ దాదాపు 19వేల ఎకరాల్లో ఫార్మా సిటీ కడతామని చెప్పినప్పుడు ఇదే రేవంత్‌రెడ్డి అప్పుడు ఏం మాట్లాడారో గుర్తుచేసుకోవాలన్నారు. భూసేకరణ పేరిట అన్యాయంగా పేదల ఇళ్లు కూలగొడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల దగ్గర బలవంతంగా భూములు గుంజుకుంటే ఖబడ్దార్ అని ఈటల హెచ్చరించారు. నియామక పరీక్షలపై ఆందోళన వ్యక్తం చేసిన నిరుద్యోగులపై చేసిన దాడులు ప్రజల ఆకాంక్షలా అని ఆయన ప్రశ్నించారు. దీనికి తోడుగా హైడ్రా, మూసీ ప్రక్షాళన.. తెలంగాణ ప్రజలు 10 ఏళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అనుభవించిన కష్టాలను ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వంలో అనుభవించారన్నారు. వాగ్దానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు బీజేపీ ముందుకొచ్చిందన్నారు.

పేదలకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కొత్త రవీందర్‌గౌడ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు అందెల శ్రీరాములుయాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, సురేందర్‌యాదవ్, కార్పొరేటర్లు బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, కళ్లెం జీవన్‌రెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభించిన కూన శ్రీశైలంగౌడ్

హెచ్ఐవీపై అవగాహన ర్యాలీ : శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో ధన్వంతరి ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ హెచ్ఐవీ డే సందర్భంగా అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, ఐఎన్‌టీయూసీ నాయకులు ఐలయ్యగౌడ్, రషీద్, పాలరవి, అరుణ్‌కుమార్, నరేష్ గౌడ్, అభిలాష్, సాయికుమార్ పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్‌కానీగూడలో మ్యాన్‌హోల్ నుంచి తాగునీరు, డ్రైనేజీనీరు కలుస్తోందని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు జలమండలి సిబ్బంది రోడ్డును తవ్వి పనులు చేయకుండానే వదిలేశారు. వారం రోజులు గడుస్తున్నా ఏ ఒక్కరు పట్టించుకోపోవడంతో ఈ రోడ్డున వెళ్లే వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు సమస్యను గుర్తించి తక్షణమే గుంతకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

పోలీసు కిష్టయ్య సేవలు మరువలేనివి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన పోలీస్ కిష్టయ్య సేవలను మరువలేమని తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి అన్నారు. పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా జీడిమెట్ల డివిజన్ సుచిత్రా సర్కిల్‌లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ఉద్యమకారులు మధుసూదన్, నగేష్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డిలతో స్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.


కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిని సందర్శించిన అమెరికన్ కాలేజ్ ఆఫ్ నర్స్ మిడ్ వైవ్స్ ప్రతినిధులు

కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిని సందర్శించిన అమెరికన్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అమెరికన్ కాలేజ్ ఆఫ్ నర్స్ మిడ్ వైవ్స్ ప్రతినిధుల బృందం బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిని ఆదివారం సందర్శించింది. వైద్యరంగంలో అవలంబిస్తున్న చికిత్స పద్ధతులు, ఆధునిక టెక్నాలజీతో కూడిన ఆపరేషన్ థియేటర్లను బృందం సభ్యులు పరిశీలించారు. శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఉపయోగిస్తున్న ఆధునిక టెక్నాలజీ, చికిత్స విధానాలను అడిగి తెలుసుకున్నారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ నర్స్ మిడ్ వైవ్స్ డెలిగేషన్ ప్రతినిధి డాక్టర్ కేథరీన్ కాలిన్స్ ఫులియాతోపాటు ప్రతినిధి బృందానికి కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధాకర్ జాదవ్, ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ షైనీ చేరియన్ వివరాలను అందించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందజేస్తున్న కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిని సందర్శించి ఆధునిక చికిత్స విధానాలను తెలుసుకోవడం ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ కేథరీన్ కాలిన్స్ ఫులియా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి ఇంటర్నేషనల్ బిజినెస్ రిలేషన్స్ హెడ్ గోకుల్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

బాలికల వసతి గృహాన్ని సందర్శించిన విద్యా కమిషన్ సభ్యురాలు

షాపూర్‌నగర్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): సూరారంలో బాలికల ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహాన్ని ఆదివారం తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలు కందాడ జ్యోత్స్న శివారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని వంటగది, స్టోర్‌రూమ్‌లోని బియ్యం, కూరగాయలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, వంట చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.


వసతిగృహంలో సరుకులను పరిశీలిస్తున్న జ్యోత్స్న


రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలు

ట్రాఫిక్ పోలీసులను నియమించాలి

గాజులరామారం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం చౌరస్తా నుంచి ఖాజా పాన్‌షాప్ వరకు సాయంత్రం పూట ట్రాఫిక్ జామ్‌తో వాహనాలు రోడ్డుపై బారులు తీరుతున్నాయి. అసలే ఇరుకైన రోడ్డు, ఆపై చిరు వ్యాపారస్తులు రోడ్డుపై వ్యాపార కార్యక్రమాలను నిర్వహించడంతో సమస్య మరింత పెరుగుతుంది. ఖాజా పాన్‌షాప్ మూల మలుపు వద్ద వాహనదారులు రోడ్డుకు అడ్డంగా నిలుపుతూ రాకపోకలు సాగించే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అధికారులు స్పందించి సాయంత్రం వేళల్లో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.


బాలమల్లేష్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

సీపీఐ కార్యదర్శి ఆకస్మిక మృతి

జీడిమెట్ల, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్ ఆకస్మిక మృతి పేద ప్రజలకు తీరని లోటని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీపీఐ, సీపీఎం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్ పార్టీ కార్యాలయాల్లో పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. పేద ప్రజల కోసం బాలమల్లేష్ ఎన్నో పోరాటాలు చేశారని, ఆయన లేని లోటు తీర్చలేనిదని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేష్, కీలుకాలని లక్ష్మణ్, ఏసురత్నం, స్వామి, హరినాథ్, హైమావతి, రాములు పాల్గొన్నారు.

క్రీడలు, వ్యాయామానికి సమయం కేటాయించాలి

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

భెల్‌కాలనీ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నిత్యజీవితంలో ప్రతి ఒక్కరు క్రీడలు.. వ్యాయామానికి సమయాన్ని కేటాయించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని హాకీ మైదానంలో మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పోటీలను ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ మలివయస్సులోను క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా అసోసియేషన్ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని, శారీరక దారుఢ్యం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వహణకు సొంత నిధుల నుంచి లక్ష రూపాయలు అందచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇక్బాల్, సభ్యులు సత్యనారాయణ, శామ్యూల్, పద్మ,. యాదగిరి, నరేందర్, సన్యాసిరావు, దేవేంద్రాచారి, సత్యనారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


దుండిగల్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దుండిగల్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): దుండిగల్ జిల్లా పరిషత్ హైస్కూల్ 1985-86 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అప్పటి హెచ్‌ఎం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం వారు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఉపాధ్యాయులను సన్మానించారు. దుండిగల్ హైస్కూల్‌కు సీసీ కెమెరాలు, స్కూల్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, అడ్వకేట్ రవీందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం : బీజేపీ

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఏడాది గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. దీనికి నిరసనగా బీజేపీ కొంపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై జెండా ఊపి ప్రారంభించారు.

ఈ బైక్ ర్యాలీ కొంపల్లి మున్సిపల్‌లోని ఏఎంఆర్ గార్డెన్ నుంచి ప్రారంభమై వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ, నినాదాలు చేశారు. బీజేపీ నాయ కులు కరపత్రాలు పట్టుకొని మహిళలకు రూ.2,500, ఇందిరమ్మ ఇళ్లు, యువవికాసం రూ.5 లక్షలు ఎక్కడా అని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, మోర్చా ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌సాగర్, రాష్ట్ర మహిళా మోర్చానాయకురాలు సరితారావు, అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీరాజు, ఉపాధ్యక్షులు రాజురెడ్డి, కొంపల్లి శాఖ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, బీజేపీ నాయకులు మాధురి గోపాల్‌రెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు